


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 10 నవంబరు 2024







## అర్హులైన వారికి సంక్షేమ ఫలాల అందించేందుకే
# ఇంటింటి సర్వే...

### ● ఇంటింటి కుటుంబ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం

**: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వర్తింపజేయాలనే సంకల్పంతో ఇంటింటి కుటుంబ సర్వే జరిపిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో యావత్తు దేశానికి స్ఫూర్తిగా నిలిచే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, ఎన్యూమరేటర్లకు ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియపై తన క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రణాళికా శాఖ చీఫ్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష జరిపారు.

మిగతా 4లో

## ఓటర్ల నమోదుకు స్పెషల్ క్యాంపెయిన్

**: జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు**



మిగతా 8లో

## సామజిక సర్వే తో అట్టడుగు వర్గాల అభివృద్ధి

**: దామోదర్ రాజనర్సింహ,వైద్య ఆరోగ్యశాఖామాత్యులు**



సంగారెడ్డి మేజా న్యూస్ ప్రతినిధి..సంగారెడ్డి పట్టణం లోని విద్యానగర్ కాలనీ, వార్డు నెం 32 లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ లో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, గారి కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్ నమోదు చేశారు. సర్వే ప్రక్రియలో విద్యానగర్ లో గల ఇంటి నుండి మంత్రి స్వయంగా తన కుటుంబ సభ్యుల వరాలను నమోదు చేయడం ద్వారా

మిగతా 5లో

### సమగ్ర కుటుంబ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి

**: జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి**



మిగతా 4లో

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి...సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.శనివారం సంగారెడ్డి పట్టణంలోని రాం నగర్ కాలనీ, 22 వ వార్డులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్యూమరేటర్ పాత్ర పోషించి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం సంగారెడ్డి మండలం , కొత్లాపూర్ గ్రామంలో ఇంటింటి కుటుంబ సర్వే, కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియకి మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు . హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ నరసింహ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అటవీ , పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు జిల్లావ్యాప్తంగా 4 లక్షల 10 వేల హౌస్ హెూల్డ్స్ ఉన్నాయని, వాటికీ అనుగుణంగా , 3400 ఎన్యూమరేటర్ బ్లాక్లు గా ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందన్నారు , రిజర్విడ్ ఎన్యూమరేటర్లను కూడా సిద్ధంచేయడం జరిగిందన్నారు . వీరందరికి సర్వే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.10 మంది ఎన్యూమరేటర్ లకు ఒక సూపర్ వైజర్ , ప్రతిమండలానికి ఒక జిల్లాఅధికారిని ప్రత్యేక అధికారిగా , ప్రతి నియోజకవర్గాని ఒక అధికారిని నియమించడం జరిగిందన్నారు . ఈ సర్వే రెండు వారాలలో పూర్తి చేసే విధంగా పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు కలెక్టర్ తెలిపారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పెద్దరాజుపేట గ్రామంలో సొసైటీ అధ్యక్షులు కొయ్యడ బాలయ్య గౌడ్ అధ్యక్షతన kgks గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా kgks సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాము.రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం జరుగుతుంది. సంవత్సరానికి సుమారు 550 మంది చెట్టుపై నుంచి జారి పడుతున్నారు వీరిలో 180 మంది చనిపోతున్నారు. అంటే సరాసరి రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. ఇంత ప్రమాదం ఏ వృత్తిలో లేదు. అయినా బతుకుతేరువు కోస%శీ% వృత్తి ప్రమాదమైనప్పటికి చేస్తున్నారు. ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్టులను కల్లుగీత వృత్తి చేసే వారందరికీ పంపిణీ చేయాలని రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగి భూములకు విపరీతంగా ధరలు పెరగడంతో తాటి ఈత చెట్లను నరికి వేస్తున్నారు. రోజు రోజుకు వనాలు తరిగిపోతున్నాయి. లిక్కర్, బెల్టు ఫాపుల శీతల పానీయాల వలన ప్రజల ఆరోగ్యానికి హానికరమైనప్పటికీ ప్రభుత్వాలు నియంత్రించడం లేదు వాటి వలన కల్లు అమ్మకాలు పడిపోతున్నాయి. నీరా తాటి ఈత ఉత్పత్తుల శిక్షణా కేంద్రం ఏర్పాటు, నందనం లో 5 ఎకరాల భూమి కొనుగోలు తదితర కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వాలు మారడం వలన తగిన శ్రద్ద చూపక పోవడంతో ఈ కార్పొరేషన్ క్రమంగా నిర్వీర్యం అయ్యింది .2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా దీనికి తగిన బడ్జెట్ కేటాయింపులు జరగలేదు. దీని ద్వారా ఎలాంటి పథకాలు అమలు కాలేదు. దీని లక్ష్యం గీత కార్మికులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం, మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో అధునీకరణ తీసుకరావడం. కాని అది నేటికి నెరవేరలేదు. గత ప్రభుత్వం నక్లెస్ రోడ్ లో నీరా కేఫ్ ఏర్పాటు చేసింది. దీనిని టూరిజం శాఖ నిర్వహిస్తుంది.టాడి కార్పొరేషన్ ద్వారా నిర్వహించి జిల్లాలకు విస్తరింప చేయాలి.ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్‌గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి. వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా వర్తింప జేయాలలిలి బెల్టు షాపులను పూర్తిగా నిషేదించాలి. కల్లులోని పోషకాలను, ఔషద గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలి.గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 5వేలు ఇవ్వాలి.కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి.రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్ ను సమర్థవంతంగా నిర్వహించాలి.ప్రతి సొసైటీకి చెట్ల పెంచడానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలి. లేదా కొనివ్వాలి.కల్లుగీత కార్పోరేషన్ నుండి వృత్తిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఇస్తున్న తక్షణ సహాయం పెంచాలి. దహన సంస్కారాల కొరకు 50,000లు, గాయాలైన వారికి వైద్య ఖర్చుల కొరకు 25,000లు ఇవ్వాలి.నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి జిల్లా కేంద్రంలో నెలకొల్పాలి. గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలి. కాటమయ్య రక్షణ కవచం కిట్టు సేఫ్టీ మోకులను జిల్లాలో వృత్తి చేసుకునే వారందరికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో %నెస్త్రనెం% గ్రామ అధ్యక్షులు కొయ్యడ బాలయ్య,చెప్యాల వెంకటేష్,కొయ్యడ నగేష్,సంతోష్,కొయ్యడ సంతోష్,బంగారి,బండకింది రమేష్,బొజ్జ రమేష్,యాదగిరి, నర్సింహులు, నరహరి, తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

### - కుటుంబ సర్వేకు ఆటంకాలు సృష్టిస్తే కఠిన చర్యలు
### : కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణం పల్లి రమేష్ గౌడ్



దుబ్బాక (అర్ సి) దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: అధినేత రాహుల్ గాంధీ ఆదేశాల మే-రకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక సమగ్ర కుటుంబ సర్వేకు ఆటంకాలు కల్పించినా, ప్రజల్లో అపోహలు సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని కర్ణం పల్లి రమేశ్ గౌడ్ హెచ్చరించారు. గత ప్రభుత్వం చేయించిన కుటుంబ సర్వే వివరాలు ఉండగా ప్రత్యేకంగా మళ్లీ ఎన్యూమరేషన్ అవసరమా అని బీఆరెస్ నేతలు ప్రశ్నిస్తున్నారని ఆ వివరాల మదింపు అప్పటి పాలకులు కోరుకున్న విధంగా జరిగిందని . ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. సామాజిక ఆర్థిక విద్య సమగ్ర కులగణన అనగానే గులాబీ కమలం పార్టీలు ఆందోళన చెందుతున్నాయని, బలహీన వర్గాలకు న్యాయం జరగరాదన్నదే ఆ పార్టీల అభిమతమని పేర్కొన్నారు. 2011 తర్వాత పదేళ్లలో, 2021 లో జనాభా లెక్కలు సేకరించాల్సి ఉండగా మూడేళ్లయినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దాటవేస్తోందని అన్నారు. అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, రాజకీయ ప్రాధాన్యత ఆర్థిక తోడ్పాటు అందించడానికే కాంగ్రెస్ పార్టీ కుటంబ సర్వే చేపడుతుందని ఆయన వివరించారు. బీసీ ఎస్సీ ఎస్టీలకు మేలు జరిగే ఈ ఎన్యూమరేషన్ ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆరెండు పార్టీలు ప్రజలకు జవాబు చెప్పాలని ఆయనడిమాండ్ చేసారు. జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ ఫలాలు అందరికీ చేర్చాలనే ప్రభుత్వ ఆశయాన్ని గుడ్డిగా ఎందుకు తప్పు పడుతున్నారని ప్రశ్నించారు. పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించడానికే వివరాలు సేకరిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో ప్రజలకు తెలుసునని ఆయన వెల్లడించారు. కుల గణన తర్వాత అర్హత ఉన్నా సామాజిక ప్రయోజనాలు అందని వారికి మేలు జరుగుతుందని తెలిపారు. కులగణను స్వాగతించి హర్షం వ్యక్తం చేస్తే మీకు రాజకీయ మనుగడ ఉంటుందని ఆయన బీఆరెస్, బీజేపీ నాయకులకు సూచించారు. ఎన్యుమరేషన్ జరిగే సమయంలో ప్రజలు ఇళ్లవద్దే ఉండి సహకరించాలని రమేష్ గౌడ్ కోరారు.

# ప్రభుత్వ అనుమతి లేని సైరన్ వినియోగం నేరం

సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రభుత్వ అనుమతి లేకుండా జిల్లాలో కొంతమంది ప్రజా ప్రతినిధులు,వ్యక్తులు వారి సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకున్నారనే సమాచారంతో ఆయా ప్రాంతాల్లో వాహనాలపై సిద్దిపేట,గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు ఏక కాలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 06 వాహనాలకు సైరన్స్ తొలగించారు. ఈ సందర్భంగా సిద్దిపేట,గజ్వేల్ ట్రాఫిక్ సిఐలు ప్రవీణ్ కుమార్,మురళి లు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట,గజ్వేల్ పట్టణాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో కొంతమంది రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు కూడా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా వారి సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకుని వాహనాలు నడుపుతున్నారని సమాచారంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూనే ఉంటామని చెప్పారు.ఈ సందర్భంగా ఆరు వాహనాలను గుర్తించి సైరన్ తీసివేశామని ఇంకా మిగతా వాహనాలకు ఉన్న సైరన్ సంబంధిత వాహన యజమానులు తీసివేయాలని సూచించారు. లేనియెడల



స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి,ఏఎస్ఐ జగదీశ్వర్,హెడ్ కానిస్టేబుళ్లు రఘు,కుమార్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం రాత్రి 23 వార్డులో వార్డు ఇంచార్జ్ కోడూర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ఆమె చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా బ్రతకాలని ఆ దేవుని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కౌన్సిలర్ గుండు రవి, శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, అర్షద్ పటేల్, రాయపాటి రమేష్, తుకారం, బిట్ల ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చేర్యాల డివిజన్ జేఏసీ అధికార ప్రతినిధిగా అందే అశోక్




చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన అందే అశోక్ చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ అధికార ప్రతినిధిగా ఇటీవల నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం జేఏసీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న అనేక ఉద్యమాలలో కీలకపాత్ర పోషించినందుకు గాను నియమించినట్లు జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్ పరమేశ్వర్ తెలిపారు. వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ రహదారిపై వరి ధాన్యాన్ని ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవు

### రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి రైతులు అర్థం చేసుకోవాలి

### : పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్



పుల్కల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి పుల్కల్ మండల్ లోని శివంపేట నుండి చౌటకూర్ వరకు జాతీయ రహదారి 161 పై రైతులు వరి ధాన్యము రోడ్డుపై ఆరబోసి రోడ్డు ప్రమాదాలకు కారణమైతే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు ప్రజలు ఎవరు కూడా పండించిన వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టరాదు ఆరబెట్టడం వల్ల చాలా రోడ్డు ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్నది రోడ్డు ప్రమాదాలు జరగడంతో ప్రాణాలు సైతం పోవడానికి ఎక్కువగా కారణం అవుతున్నాయి రైతులందరూ అర్థం చేసుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ వంతు సాయంగా ఊర్లలో కల్లాలలో పోసుకోవాలని రైతులకు మనవి చేయడం జరుగుతుంది ఒకవేళ ఎవరైనా పోలీస్ వారి హెచ్చరికను అతిక్రమించినచో జాతీయ రహదారి పైన వరి ధాన్యాన్ని ఆరబెడితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

## ఇంటింటికి కుటుంబ సర్వే పకడిబందీగా చేపట్టాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ రాధిక



మద్దూర్/మేజర్ న్యూస్ : ఇంటింటికి కుటుంబ సర్వే పకడ్ బంద్ గా చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ టి రాధిక అన్నారు. మద్దూరు మండలంలోని మార్మాముల గ్రామంలో నిర్వహించే కుటుంబ సర్వేలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 50 రకాల ప్రశ్నలకు సంబంధించి అన్ని వివరాలు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేలో భాగంగా సమగ్ర ఇంటింటికి వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే అయిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్మాముల గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక, ఎన్యుమేటర్ సూపర్వైజర్ బి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మండల కేంద్రము తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి నూతన ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అధ్వర్యంలో శనివారం రోజున మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం హర్షనీయమని అన్నారు.గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిందని ఎద్దేవ చేశారు.నూతనంగా ఉపాధ్యాయ విధులలో చేరిన అభ్యర్తులందరు ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.అనంతరం నూతన ఉపాధ్యాయ విధుల్లో చేరిన మాలె రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అందరికీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ మెరుగైన విద్యను అందిస్తామని అన్నారు. సన్మాన కార్యక్రమం చేసిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గజ్జెల సాయిలు, కాంగ్రెస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు మంతూరి లక్ష్మి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేర%శీ%డ్ల భూమగౌడ్, చెన్నై భూపాల్ , రాజు ప్రశాంత్ ,రామకృష్ణ తో పాటు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# జాతీయ యోగ పోటీలకు వినయ్

## ఈ నెల 11 నుంచి గౌహతిలో ప్రారంభం



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : యోగాసన భారత్ ఆధ్వర్యంలో నిర్వహించే 5 వ జాతీయ సబ్ జూనియర్ మరియు జూనియర్ యోగా పోటీలలో సిద్ధిపేటకు చెందిన యువ యోగ క్రీడాకారుడు వినయ్ కుమార్ తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యమయిస్తున్నట్లు సిద్ధిపేట యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఈనెల 11 నుంచి 14 వరకు జరగనున్నాయనీ అన్నారు. ట్రెడిషనల్ యోగ విభాగంలో 10 ు 14 సంవత్సరాల మధ్య వయస్కులకు నిర్వహించే పోటీల్లో ఎంపికయ్యారని చెప్పారు. గత నెల సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో జరిగిన రాష్ట్ర యోగ పోటీల్లో పాల్గొనీ అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈ అవకాశాన్ని పొందినట్లు చెప్పారు. సిద్ధిపేటలో గతంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారాల పోటీల్లో నిరంతరంగా 1001(నాట్ అవుట్) సూర్య నమస్కారాలు చేసి రికార్డు సృష్టించినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీ చైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వినయ్ కుమార్ కు ప్రముఖ యోగ గురువు తోట సతీష్ , సంధ్యలు ప్రత్యేక శిక్షణ అందించినట్టు తెలిపారు. జాతీయస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి సిద్దిపేట కీర్తి పతాకను ఆకాంక్షించారు.దయోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కొమురవెల్లి అంజయ్య,చీఫ్ పాట్రన్ చిప్ప ప్రభాకర్, ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి , హరి ప్రసాద్ లు వినయ్ కి అభినందనలు తెలిపారు.

# రాజకీయ నినాదం కాకుండా ప్రజల నినాదంగా మారాలి

## - జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ - నాలుగు మండలాల జేఏసీ కమిటీలు ఎన్నిక



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశం రాజకీయ పార్టీల నినాదం కాకుండా ప్రజల నినాదంగా మారినప్పుడే చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకు సాధ్యపడుతుందని కావున ఆ దిశలో జేఏసీలో ఉన్న అనుబంధ కమిటీలు తక్షణమే బాధ్యతలు చేపట్టి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజల పక్షాన పని చేస్తూ రేపటి రోజుల్లో ప్రజలను ఉద్యమం వైపు నడిపిస్తూ రెవెన్యూ డివిజన్ సాధనకు ప్రతి ఒక్కరు జేఏసీ చైర్మన్ తో పాటు గ్రామస్థాయిలో ఉన్నటువంటి అధ్యక్షుల నుండి అనుబంధ సంఘాల బాధ్యులు అందరు కలిస్తేనే తప్ప అది ప్రజల నినాదంగా మారదని, రాజకీయ పార్టీల నినాదం ప్రజల నినాదమై రానున్న రోజుల్లో ప్రజల దైనందిన జీవన విధానంగా మారాలని అన్నారు. ఆ దిశగా మండల కమిటీలను ప్రకటిస్తున్నామని తెలిపారు. ప్రకటించారు. చేర్యాల టౌన్ కన్వీనర్ గా ఆడేపు నరేందర్, కో కన్వీనర్ కాటం సురేందర్, చెవిటి లింగం, పోలోజు కుమారస్వామి, చేర్యాల రూరల్ కమిటీ కన్వీనర్ గా నర్ర మహేందర్ రెడ్డి, కో కన్వీనర్ మంజ మల్లేశం, కొమురవెల్లి మండల కన్వీనర్ గా చెరుకు రమణారెడ్డి, కో కన్వీనర్లుగా దండ్యాల లక్ష్మారెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, మద్దూరు మండల కన్వీనర్ గా రామడుగు బాలరాజు, కో కన్వీనర్లుగా మోకు ఉదయ్ రెడ్డి, జంగిలి యాదగిరి, దూల్మిట్ట మండల కన్వీనర్ గా సుందరగిరి భాస్కర్, కోడెం యాదగిరి, వలబోజు నర్సింహా చారి, మహిళా జేఏసీ కన్వీనర్ గా ఇర్రి ఉమా సురేష్ రెడ్డి, అసంఘటిత కార్మికుల జేఏసీ కన్వీనర్ గా మ-ుస్త్యాల గణేష్, కో కన్వీనర్ గా ఒగ్గు తిరుపతి, కార్యాలయ కార్యదర్శిగా బండి శ్రీనివాస్ గౌడ్ (చేర్యాల) లను శనివారం అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశంలో డివిజన్ కో కన్వీనర్ తోకల ఉమారాణి, రాజకీయ పార్టీల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్తలు పుర్మ ఆగంరెడ్డి, అందే బీరయ్య, జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్, కార్యక్రమాల అమలు నిర్వహణ కమిటీ సమన్వయకర్త ఆది శ్రీనివాస్, పుర్మ సంజీవ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి బండి శ్రీనివాస్ గౌడ్, లు పాల్గొన్నారు.

# విద్య తోనే మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యం

## శాస్త్రీయ సమాజ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలి - సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్



తూప్రాన్: మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని గీత జూనియర్ కళాశాలలో శనివారం శాస్త్రీయ సమాజ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో తూప్రాన్ మండల కేంద్రములోని గీత జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ ఉష, ఇంచార్జి ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ధర్మయ్య,పోలీస్ సిబ్బంది రాజు, సలక్షన్, నరేందర్, సహదేవ్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కులగణన ప్రక్రియ ప్రారంభం

## నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్ జయదేవ్ ఆర్య



దుబ్బాక (అర్ సి) దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: గత 3 రోజులుగా కులగణన లో భాగంగా ఇంటింటికి స్టిక్కర్లు అతికించే కార్యక్రమం నిన్నటితో పూర్తయిందని శనివారం నుంచి కులగణన ప్రక్రియ ప్రారంభమైందనితెలిపారు.ఈ ప్రక్రియలో భాగంగా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు లచ్చ పేటలో దుబ్బాక మండలపరిధిలోని. రామక్కపేట లో నిర్వహిస్తున్న కులగణనను డిఆర్డిఏ పిడి దుబ్బాక నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ జయదేవ్ ఆర్య డిఎస్ఓ దుబ్బాక మండల ప్రత్యేక అధికారి తనూజ ఎమ్మార్వో సంజీవ్ కుమార్ ఎంపీడీవో భాస్కర శర్మ కమిషనర్ రమేష్ కుమార్ మండల విద్యాధికారి ప్రభుదాస్ స్థానిక కౌన్సిలర్లు కౌన్సిలర్ బంగారయ్య స్థానిక నాయకులు శ్రీకాంత్ ఐ కే పి ఎ పి ఎం కృష్ణారెడ్డి ఎన్యుమరేటర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ నమోదు వినియోగించుకోవాలి

## తాసిల్దార్ గంగాభవాని



గుమ్మడిదల మేజర్ న్యూస్:కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల నమోదును వినియోగించుకోవాలని గుమ్మడిదల మండల తాసిల్దార్ గంగాభవాని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శని ఆదివారాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు ఫారం 6, ఓటు తొలగింపు ఫారం 7, వివరాల మార్పునకు ఫారం 8 దరఖాస్తులను బిఎల్వోలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో బిఎల్వోలు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో బి ఎల్ వో లు, ఓటర్లు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన

## టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి. టీజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పట్టణంలోని స్థానిక 2వ వార్డులోని శివపురికాలనీ నందు ఎస్డిఎఫ్ నిధులద్వారా 4 బోర్లను వేయించి టీజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల రెడ్డి చేతుల మీదిగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్లు గుండు రవి, శంకర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు, కోడూరు శరత్, బిట్ల ప్రేమ్, రాములు గౌడ్, వెంకన్న, తుకారం, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అర్హులైన వారికి సంక్షేమ ఫలాల అందించేందుకే ఇంటింటి సర్వే

## ఇంటింటి కుటుంబ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే వారి సందేహాలు ఏమిటి అనేవి తెలుస్తాయని, తక్షణమే వాటిని నివృత్తి చేయడానికి చొరవ చూపాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించేందుకు సర్వే దోహదపడుతుందని తెలిపారు. హౌస్ లిస్టింగ్ దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇంటింటి కుటుంబ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తున్నదని, నిబద్ధతతో సర్వే పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారులి . సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్ లోని అంశాలపై ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని అన్నారు. సర్వేపై ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎంపిడిఓ, తహాశీల్దార్ల



దృష్టికి తేవాలని అన్నారు. సమగ్ర సర్వే నిర్వహించడానికి ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డి పి ఓ సాయిబాబా , డి ఆర్ డి ఓ జ్యోతి , పి డి మెప్మా గీత , డి జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్ , జిల్లాసాంఘీక సంక్షేమశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు , జిల్లా బి సి సంక్షేమాధికారి జగదీష్ ,ఆర్డీఓలు , వివిధ శాఖల జిల్లా అధికారులు, కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న సమగ్ర సర్వేను అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి స్టిక్కరింగ్ పూర్తి చేయాలన్నారు. నేటి నుంచి ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేటర్లు సమగ్ర వివరాలను తప్పులు లేకుండా సేకరించాలన్నారు. సేకరించిన వివరాలను ఈనెల 19 నుంచి ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ మంగతాయారు, మున్సిపల్ మేనేజర్ నిర్మల రెడ్డి, ఎన్యుమరేటర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్.. మత్స్యకారుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ అధ్యయమని నారాయ-ణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని చెరువులో 38వేల చేప పిల్లలను వదిలారు.. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని.. 10 సంవత్సరాలలో అభివృద్ధి మరిచిపోయి ప్రస్తుతం బి ఆర్ఏఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.. ధరణి పేరుతో గతంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను దోచుకున్నారని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘం సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్.. జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కే సురేందర్ రెడ్డి రాయిని మధు నారా గౌడ్ ఆర్ ఎన్ సంతోష్ కుమార్. విగ్రం సుభాష్ గౌడ్ కుంట్ల రాములు సాయి రెడ్డి విగ్రమ్ రాజన్ గౌడ్.. దాచా సంగమేశ్వర్ గంగారెడ్డి బాసాడ రాజు రఘుపతి రెడ్డి పెరుమాండ్లు పున్నయ్య మల్గొండ చంద్రశేఖర్ ఆకుల శ్రీనివాస్ భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సీటు సాధించిన విద్యార్థికి రూ.25వేలు సాయం



మునిపల్లిమేజర్ న్యూస్: మునిపల్లి మండలం పెద్ద చెల్మెడ గ్రామానికి చెందిన సంగారి సంతోష్ కుమార్ ఇటీవల బీహెచ్ ఎ ం ఎ స్ (బ్యాచిలర్ ఆఫ్ హోమియో పతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ )లో సీటు సాధించాడు. అయితే ఆ విద్యార్థి పేదరికంతో విద్యార్థి ఉన్నత చదువులకు వెళ్లలేకపోవడంతో గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగులు రాచయ్య గౌడ్, పాండు, ఏలీయా,బాబూమియ, గ్రామస్తులు ప్రభాకర్, తమ వంతుగా రూ. 25వేలు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన వారికి విద్యార్థి సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి

## : జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సర్వే ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో శనివారం రోజున జిల్లా కలెక్టర్ సిద్దిపేట మున్సిపాలిటీ లోని 33 వ వార్డు, కొండపాక మండలం దుద్దెడ , ములుగు మండల కేంద్రంలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పర్యవేక్షించి మొదటి రోజు కాబట్టి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటార్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉ ంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. మొదటి రోజు ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని అన్నారు. దాదాపు 57కు పైగా అంశాలలో వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎమ్యూనరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకు కు ఒక ప్రత్యేక ఎన్యుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా ప్రాబ్లం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట సిద్దిపేట ఆర్డీవో సదానందం, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, కొండపాక తాసిల్దార్ దిలీప్ కుమార్, గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళ, ములుగు తహసిల్దార్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ బీ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. శనివారం సాయంత్రం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జూకల్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల నుండి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి నారా గౌడ్ ఆర్యన్ సంతోష్ కుమార్ దాశ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు



# అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో శనివారం రోజున జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఒక కుటుంబం కూడా తప్పిపోకుండా అన్ని కుటుంబాలను సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ సర్వేలో పాల్గొని అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయి సమన్వయంతో ఎలాంటి సమస్య రాకుండా సాఫీగా సర్వేను నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సర్వే ను చేపట్టినందున సర్వేలో పాలుపంచుకునే జిల్లాస్థాయి నుండి ఎన్యూమరేటర్ స్థాయి వరకు అధికారులకు ఎలాంటి సెలవులను ఇవ్వడం కుదరదని అన్నారు. ఇప్పటికే సెలవులు తీసుకున్న వారి సెలవులు రద్దయితాయని అన్నారు. సర్వే పై ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్న ప్రభుత్వ పథకాలను మరింత మెరుగుపరిచి మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ సర్వే చేస్తున్నామని వివరించి ప్రజల సమాచారాన్ని సేకరించాలని అన్నారు. సర్వే గురించి ముందస్తుగా స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసి ప్రజా ప్రతినిధుల కుటుంబాలు అన్ని సర్వేలో పూర్తిస్థాయిలో నమోదు చేయాలని అన్నారు. జిల్లా నోడల్ అధికారి, ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు ఎంపీఓలు సర్వే కార్యక్రమంను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, ఎలాంటి తప్పులకు తావు లేకుండా సాఫీగా నిర్వహించేలా చూడాలని అన్నారు. సర్వే నిర్వహించిన ఫారంలను గ్రామీణ ప్రాంతాల్లో తహసిల్దార్ వద్ద మరియు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో స్టోర్ చేయాలని సర్వే పూర్తిచేసిన ఫారంలను ఈ నెల 11 నుండి డాటా ఎంట్రీ చేసేందుకు డాటా ఏంటి ఆపరేటర్లను మరియు కంప్యూటర్లను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

## మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలో సమగ్ర కుటుంబ సర్వేను కౌన్సిలర్ చంద్రారెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివరాల సేకరణ నిమిత్తం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కుల గణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు.తద్వారా పథకాలు, కార్యక్రమాల అమలుకు ప్రభుత్వానికి వివరాలు తెలపాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. ఇంటికి వచ్చే సర్వే బృందాలకు సమగ్ర వివరాలను అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ వినోద్ , స్థానిక నాయకులు రవీందర్ రెడ్డి , సందేశ్ , ఎన్యుమరేటర్లు నర్సింహా రెడ్డి , జోత్స్న , ఝాన్సీ , రాణి , జ్యోతి , మల్లన్నబస్తి వాసులు పాల్గొన్నారు.

# సామజిక సర్వే తో అట్టడుగు వర్గాల అభివృద్ధి

## : దామోదర్ రాజనర్సింహ,వైద్య ఆరోగ్యశాఖామాత్యులు



ప్రజలకు సర్వే యొక్క ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ఈ సర్వే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర సమాచారాన్ని సేకరించడానికి, ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని సమీకరించడానికి మేలైన అవకాశం అని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా, సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి అసలు పరిస్థితులను అర్థం చేసుకోవడంలో సహాయ పడుతుందని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారంతో ప్రభుత్వ విధానాల రూపకల్పన, కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం సులభం అవుతుందని అన్నారు . ఈ సర్వేలో ప్రజలందరూ పాల్గొని పూర్తి సమాచారం అందించాలని సూచించారు . సర్వే ద్వారా ప్రభుత్వం సమాజంలో వివిధ వర్గాల పరిస్థితులను బాగా అర్థం చేసుకోవడమే కాకుండా వారికి సరైన మద్దతు, అవకాశాలు అందించడం కూడా సాధ్యమవుతుందని వివరించారు. సర్వే ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించడం ద్వారా, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ,ఇతర సామాజిక సమస్యలను అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సర్వేలో వివిధ వర్గాలకు చెందిన కుటుంబాల పూర్తి వివరాలను సేకరించడం జరుగుతుందని, సేకరించిన సమాచారంతో ప్రభుత్వం వారి అవసరాలకు తగిన విధంగా సహాయం చేయగలదని మంత్రి తెలిపారు. ప్రజల చురుకైన పాత్రతో, ప్రభుత్వం వారికి కావలసిన అవకాశాలను కల్పించగలగడం సాధ్యమవుతుందని, ప్రజల సహకారమే ప్రభుత్వానికి నిజమైన మార్గదర్శకం అని మంత్రి అన్నారు . సర్వే అధికారులను మంత్రి అభినందించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎన్యూమరేటర్, అధికారులు, తదితరులు సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు .

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి దీక్షలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మండల దీక్షలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.గ్రామానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున అయ్యప్పమాలను ధరించారు.బొంతపల్లి వీరన్న గూడెం లోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నియమ నిష్టలతో మాలధారణ చేశారు. 41 రోజుల పాటు స్థానిక కోదండ రామాలయం సన్నిధానంలో మండల దీక్షలను ఆచరిస్తున్నారు. దాదాపు 30 మంది వరకు అయ్యప్ప దీక్షలు తీసుకున్నారు ఉదయం సాయంత్రం వేళల్లో అయ్యప్ప నామ స్మరణతో జిన్నారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, ఆదర్శ్, నవీన్ రెడ్డి, ప్రకాష్, తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్లు తప్పులకు తావు లేకుండా పూర్తి వివరాలు నమోదు

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులకు తావు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.శనివారం మెదక్ పట్టణంలో వెంకట్రామ నగర్ కాలనీ మరియు హావేలీఘనపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించి కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పరిశీలించి మొదటి రోజు వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో6, 7, 08, తేదీలలో 02 లక్షల 20 వేల ఇండ్ల జాబితా నమోదు చేయడం జరిగిందని, ఈ రోజు నుండి కుటుంబ సర్వే ప్రారంభించడం జరిగిందని జిల్లావ్యాప్తంగా 1600 మంది ఎన్యుమరేటర్లు 170 మంది సూపర్వైజర్లు ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని, ప్రజలందరికీ సర్వేపై కలెక్టర్ వివరిస్తూ ఎన్యుమరేటర్లు మీ ఇంటికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పట్టాదారు పాస్ పుస్తకం సమగ్ర సమాచారం అందించి సహకరించగలరని చెప్పారు. విద్యా, ఉపాధి, మరియు ఇతర వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు ప్రజలందరూ ఈ సర్వేపై ఎటువంటి అపోహలు నమ్మవద్దని ఈ సర్వే ప్రక్రియతో ప్రభుత్వ విధానాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందనీ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధికి సర్వే ఎంతగానే ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సర్వే



సమాచారం అంతా గోప్యంగా ఉంచడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారులు మున్సిపల్ కమిషనర్ల పరిధిలో భద్రపరిచి డేటా ఎంట్రీ నమోదు చేయడం జరుగుతుందన్నారు. సర్వే నిర్వహిస్తున్నట్లు గ్రామాల్లో ముందుగా దండోరా వేయించాలని, సూచించారు. సర్వేను ఎంపీడీఓలు మరియు మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ సూచనలు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లకు పుర, గ్రామపంచాయతీ సిబ్బంది పూర్తి సహకారం అందిచాలని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయం ముగిసిన తర్వాత సర్వేలో పాల్గొనాలని అన్నారు.ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా దాదాపు 56 అంశాలతో కూడిన వివరాలను పొందుపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సన్నం, దొడ్డు రకాల వరి పంటలకు 500 బోనస్ ఇవ్వాలి

## -కుమ్మరి సిద్దిరాములు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ సమయంలో వరికీ 500 బోనస్ ఇస్తాం అని చేపి ఇపుడు సన్నలకు మాత్రమే బోనస్ ఇవ్వడం రైతు లను మోసం చేయడమే అదేవిధంగా మైక్రో మీటర్లతో వరి గింజలను 6%ఎఎ% పొడవు కంటే తక్కువ ఉండకూడదు మరియు వెడల్పు 2%ఎఎ% ఎక్కువ కాకుండా ఉండాలి ఇంకా తేమ శాతం 17 ఎక్కువ ఉండకూడదని నిబంధనలు పెట్టడం చాలా బాధాకరం అదేవిధంగా సన్నాలలో కూడా కేవలం 33 రకాల వడ్లు మాత్రమే తీసుకోవడం రైతులను ఇబ్బంది పెట్టడమే ఇప్పటికైనా ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్నం మరియు దొడ్డు రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి. ఇప్పటికే చాలామంది రైతులు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ఆలస్యం చేయడం వలన దళారులకు అమ్మి నష్టపోవడం జరిగింది. మిగిలిన రైతులకైనా కనీసం ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేసి మద్దతు ధరతో పాటే బోనస్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సిపిఎం బలమైన పోరాటం

## : సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనుకారెడ్డి




చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల ప్రాంతం ప్రజల కోరిక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం, నియోజకవర్గ కేంద్రం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం రోజున చేర్యాల పట్టణ 20వ మహాసభలు వాసవి గార్డెన్ లో పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ,ముస్త్యల ప్రభాకర్ ల అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్, నియోజకవర్గ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాల కాలంగా వివిధ రూపాల్లో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆనాటి పాలకుల అనాలోచిత నిర్ణయాల మూలంగా డీలిమిటేషన్ లో నియోజకవర్గ కేంద్రం తరలిపోవడం, సిద్దిపేట జిల్లా అయిన తర్వాత చేర్యాల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉన్న తరుణంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని పోరాటం కొనసాగిస్తున్నామని అన్నారు అలాగే సిపిఎం పార్టీతో పాటు జేఏసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించింది సిపిఎం పార్టీయేనని అన్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పడ్డ తర్వాత చేర్యాల ప్రాంతంలోని మండలాలను కుక్కలు చంపిన విస్తార్లాగా చేర్యాల కొమరవెల్లి మండలాలను సిద్దిపేట రెవిన్యూ డివిజన్లో కల్పగా, మద్దూరు దూలిమిట్ట మండలాలను హుస్నాబాద్ రెవిన్యూ డివిజన్లో కలిపారు, చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూలిమిట్ట మండలాలను హుస్నాబాద్ %రాజా% పరిధిలో కలిపారు. ఇలా చేయడం మూలంగా చేర్యాల ప్రాంత ఉనికికే ప్రమాదంగా మారిందని చేర్యాల ప్రాంత అస్తిత్వం ఉండాలంటే ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే అన్ని అర్హతలు కలిగినటువంటి ఈ నాలుగు మండలాలతో రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని, పాత చేర్యాల నియోజకవర్గ కేంద్రాన్ని తిరిగి సాధించేంతవరకు సిపిఎం ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని మీ సాగించేంతవరకు నిద్రపోదావి అందుకు అన్ని వర్గాల ప్రజలను సమీకరించి రాబోయే కాలంలో మరింత ఉధృతంగా ముందుకు సాగుతుందని విశాల వేదిక ద్వారా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని వారు అన్నారు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడున్నటువంటి రాజకీయ పార్టీలలో జేఏసీలో కొన్ని ఇబ్బందులు తలపెట్టి అధికార పక్షానికి ఉన్నటువంటి వ్యక్తిని జేఏసీ చైర్మన్ గా ప్రకటించుకొని ఈ పోరాటాన్ని నీరుగార్చాలని ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని సిపిఎం పార్టీ నాయకత్వం అన్ని వర్గాల మేధావులు విద్యార్థులు యువకులని కలుపుకొని జేఏసీ ని ఏర్పాటు చేసి విశాల వేదిక ద్వారా రెవెన్యూ డివిజన్ చేర్యాల నియోజకవర్గం సాధించేంతవరకు పోరాటాలని కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ మహాసభలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగర వెంకట్ మావో, చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మండల కమిటీ సభ్యులు ఆముదాల నర్సారెడ్డి,రాళ్ల బండి భాస్కర్, ఆముదాల రంజిత్ రెడ్డి, బోయిని మల్లేశం ఎర్రబోను అశోక్ బుట్టి చందు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి, మొక్కజోన్న రైతులను దోచుకుంటున్న దళారులు

## - తూకంలో హెచ్చుతగ్గులు - బోరున విలపిస్తున్న రైతులు



కోహెడ మేజర్ న్యూస్ :పత్తి, మొక్కజోన్న రైతులను అందిందే అదునుగా దోచుకుంటున్న వైనం మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వేల్పుల సతీష్కు చెందిన సుమారు నాలుగు ఎకరాల భూమిలో పత్తి సాగు చేసుకున్నాడు. దీనికి గాను పత్తిని విక్రయిస్తుంచేందుకు మండలంలోని వింజపల్లి గ్రామ శివారులో గల మణిదీప్ పౌల్ట్రీ వేయింగ్ బ్రిడ్జిపై సదరు రైతు తూకం వేయగా 41 క్వింటాళ్ళ 31 కిలోలుగా నమోద్కెంది. దీంతో సదరు రైతు అనుమానంతో మరోక తూకం లక్ష్మి సాయి వేబ్రిడ్జి వద్దకు వెళ్ళి జోకించగా 45 క్వింటాళ్ళుగా చూపించడంతో రైతు ఆందోళనకు గురయ్యాడు. ఆరుగాలం కష్టించి పండిరచిన రైతుకు నష్టం వాటిల్లడంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితికి లోనయ్యాడు. దీంతో ఆందోళన గురైన రైతు మరోక మారు మణిదీప్ పౌల్ట్రీ వేయింగ్ బ్రిడ్జికి వెళ్ళి తూకం వేయించగా 44 క్వింటాళ్ళ పత్తి తూకం రావడంతో సుమారు 3 క్వింటాళ్ళ పత్తి తేడా వచ్చిందనే విషయాన్ని పత్తిరైతు గమనించి విస్తుపోయాడు. దీంతో గ్రామ రైతులు ఆందోళనగు దిగి, ప్రభుత్వం తూకంలో తేడాలు వస్తున్నప్పటికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక పోలీస్టేషన్లో ధరఖాస్తు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తానని పోలీసులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చొరవ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అన్నపూర్ణ సాహిత విశ్వేశ్వరాలయంలో కార్తీకమాసం పూజలు



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వరాలయంలో ఉత్సవాలను పూజారి వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పుల్లూరు గ్రామం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాలనుండి కూడా భక్తులు విచ్చేసి కార్తిక దీపాలను వెలిగించి తమ మొక్కులను తీర్చుకుంటున్నారు. పురాతన ఆలయం కావడం వల్ల ఇక్కడ మొక్కిన ప్రతి ఒక్కరికి తమ కోరికలు నెరవేరుతుండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఆలయ పూజారి సైతం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండల పరిధిలోని ఇబ్రీతాబాద్ గ్రామంలో ఆంజనేయ, గణపతి, దత్తాత్రేయ స్వామివార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం, గణపతి, నవగ్రహ, రుద్ర హోమాలు, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం బుదేరా నాగరాణి నర్సింలు గౌడ్ (పెద్ద గౌడ్) ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్టాపనలో చింత సాయినాథ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై రైతులు వడ్లను ఆరబెట్ట వద్దు : పేట ఎస్ఐ శంకర్



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : . రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని రహదారులపై ఆరపెట్ట వద్దని రైతులకు సూచించారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఉ తలూరు శివారులోని పరిధిలో రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టడంతో రైతులకు సూచనలు ఇచ్చారు.. రోడ్ల పైన వరి ధాన్యం ఆరబెట్టడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని... రాత్రి సమయాలలో వరికుప్పల వద్ద పెద్దపెద్ద బండరాయలు పెట్టడం వల్ల ప్రమాదాలు జరగడంతో వాహన చోదకులు గాయాల పాలవుతున్నారని.. ఒక్కోసారి మృతి చెందుతున్నారని కూడా పేర్కొన్నారు.. రైతులు రహదారులపై వరి ధాన్యాన్ని ఆర పెట్టవద్దని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునీత పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ



దుబ్బాక (అర్ సి) : అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డి పేట గ్రామంలో ఆనారోగ్యంతో మరణించిన ఎలుకపల్లి మైసవ్వను పారామర్శించినా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాజీ ఏఎంసి డైరెక్టర్ పేరుడీ దయాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మంద చంద్ర సాగర్ సీనియర్ నాయకులు బ్యాగరి నవీన్ మహిపాల్ యాదవ్ బోయిన పరశురాములు కిషోర్ గోప బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగీతం గ్రామంలో కుల గణన కార్యక్రమంలో

### మండల ప్రత్యేక అధికారి జగదీష్ మరియు అధికారులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ, కుల గణన కార్యక్రమాన్ని శనివారం నాడు సింగితం గ్రామంలోని 5వ వార్డు లో ప్రారంభించారు, కుల గణనకు సంబంధించిన స్టిక్కర్లను ఇంటి డోర్లకు అతికించిన రాయికోడ్ మండల ప్రత్యేక అధికారి జగదీశ్, రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ పాటిల్ ,పంచాయతీ కార్యదర్శి అనిల్,ఖాజా, శ్రీనివాస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నిధుల దుర్వినియోగం విచారనేమైనట్లు..?

### -ఎల్లాయ పల్లి గ్రామస్తులు



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని ఎల్లయపల్లి గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం చేశారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ,డీపీఓలకు పిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోయారు. శనివారం గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ... గ్రామ సర్పంచి నిధులు దుర్వినియోగాయానికి పాల్పడ్డాడని పలుమార్లు అధికారులకు పిర్యాదు చేసినా పట్టింపులేకుండా నామమాత్రపు విచారణ జరిపారన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై పూర్తి విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీఆర్ఎస్ రైతు గర్జన విజయవంతం

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ గవర్నమెంట్ : కిట్ల గవర్నమెంట్ కాదు తిట్ల గవర్నమెంట్ హరీష్ రావు

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో రైతు వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ రైతు మహా గర్జన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యేహరీష్ రావు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి .ఎమ్మెల్యే చింత ప్రభాకర్. ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి. దేశపతి శ్రీనివాస్. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. కొల్చారం మండల అధ్యక్షులు గౌరీ శంకర్ . ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. చిత్త శుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం అని కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు బంధు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ళ కోసం రైతు దీక్ష చేస్తున్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తి చూపేందుకే రైతు దీక్ష చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో చెప్పని ఎన్నో పథకాలు రైతుల కోసం కేసీఆర్ పెట్టారు.. రైతుల సీఎం కేసీఆర్ అంటున్నారని హరీష్ రావు తెలిపారు. భూతుల సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచారు.. ఆరు గ్యారెంటీలు అమలు చేసిన అని ఇతర రాష్ట్రాల్లో డబ్బా కొట్టుకుంటున్నారు. రేవంత్ అందరిని మోసం చేసి మహారాష్ట్రలో అబద్దాలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మోసం చేశారు. రుణమాఫీ చేస్తానని దేవుళ్ళ మీద ఒట్లు పెట్టారు. దేశంలో దేవుడిని మోసం చేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి వచ్చాక గ్యారెంటీలకు, బాండ్ పేపర్లకు విలువ లేకుండా పోయింది.. ఆరు గ్యారెంటీలని కాంగ్రెస్ ఓట్లను డబ్బాలో వేసుకుందని గద్దెనిక్కారని. దుయ్యబట్టారు. ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ వమ్ము చేసింది.. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేశారు. ఇప్పటివరకు ఏ గ్యారెంటీ సరిగా లేదని చెప్పారు సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కొట్లాడితేనే కొంచమైనా రుణమాఫీ అయింది.. పంద్రాగస్టు రుణమాఫీ చేస్తానని తనతో ఛాలెంజ్ విసిరాడని.. వాయిదాల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తీవ్ర విమర్శలు చేశారు. ఆంధ్ర బాబుల బ్యాగులు మోసి.. తెలంగాణ ఉద్యమకారుల మీద తుపాకీ పెట్టారని రేవంత్ పై మండిపడ్డారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను పడగొట్టి అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. ఎక్కడ ఇళ్లు కూలగొడితే అక్కడ నుంచి చేద్దాం.. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని హరీష్ రావు వ్యాఖ్యానించారు. ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదు.. మూసీ మురికి కంటే రేవంత్ నోటి కంపు ఎక్కువగా ఉందని విమర్శించారు. మాటలు కాదు.. ప్రజలకు చేతలు చూపించు అని అన్నారు. రేవంత్ అందితే జుట్టు. లేదంటే అబద్దాలు మాట్లాడుతున్నాడు.. సీఎం సోయితో మాట్లాడాలని పేర్కొన్నారు. సీఎం కుర్చీకి విలువ లేకుండా చేస్తున్నాడని దుయ్యబట్టారు. రైతుల ధాన్యం ఎప్పుడూ కొంటారో చెప్పాలి.. ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. కల్లాల వద్దకు సీఎం, మంత్రులు రావాలి. రైతుల గోస తెలుస్తుందని . రైతులు మిమ్మల్ని తరిమి తరిమి కొడతారని. పేర్కొన్నారు. రేవంత్ మహారాష్ట్రకు డబ్బు మూటలు పంపే పనిలో ఉన్నారు.. కాంగ్రెస్ గ్యారెంటీల నీటి బుడుగలు బి ఆర్ఎస్ నాయకులు ఊర్లలో తిరుగుతే పోలీసులను పెట్టి ఆపుతున్న రేవంత్ రెడ్డి మళ్ళీ మా గవర్నమెంట్ వస్తే వాళ్లతోనే బందోబస్తు పెడతానని అన్నారు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధర్య పడవద్దని మళ్లీ వచ్చేది మన గవర్నమెంట్ అని అన్నారు కేసీఆర్ లాంటి సీఎం ఎక్కడ ఉండరని. రేవంత్ రెడ్డి బూతుల సీఎం అని ప్రజలకు మంచి చేసే సత్తా లేదని విమర్శించారు ఆర్టీసీ బస్సు ఎక్కితే చుక్కలు కనిపిస్తున్నాయని మహిళలు ఇబ్బంది పడుతున్నారని పనికిమాలిన గ్యారంటీలు తో గద్దెనెక్కారని విమర్శించారు. ఇప్పటివరకు రైతు బంధు పడలేదని ఒక్కసారి ఆ డబ్బులు అప్పట్లో ఉన్న బి ఆర్ఎస్ కెసిఆర్ వేసిన పైసలేనని కొల్చారం జెడ్పిటిసి మేఘమాల సంతోష్ అన్నారు. రైతులకు మోసం చేస్తున్న కాంగ్రెస్



కు వచ్చే ఎలక్షన్లో బుద్ధి చెప్పాలని చెప్పారు. మూసి కార్యక్రమాన్ని చేపట్టింది కేసీఆర్ గవర్నమెంట్ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక రైతుబంధు రైతు బీమా బతుకమ్మ చీరలు బతుకమ్మ సంబరాలు సంబంధించిన పైసలు మాయం చేశావని విమర్శించారు రేవంత్ రెడ్డి సర్కారు చూసి ప్రజలు భయపడరు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తిట్ల ప్రభుత్వం మాది కిట్ల ప్రభుత్వం అని ప్రజలకు తెలుసు కెసిఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా లాంటి నిన్ను పథకాలు తెచ్చింది కేసీఆర్ గవర్నమెంట్ లో రెండుసార్లు రైతు బంధు పథకాన్ని ఇస్తే అప్పుడు రేవంత్ రెడ్డి రైతులకు కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే మూడుసార్లు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఒక్కసారి కూడా రైతు బంధు ఇవ్వలేని ప్రభుత్వాన్ని చెప్పారు ఆనాడు బతుకమ్మ చీరలు ఇస్తే రేవంత్ రెడ్డి సర్కారు వచ్చాక రెండు చీరలు ఇస్తారని ఉన్న చీరనే మాయం చేశారని విమర్శించారు రేవంత్ రెడ్డి నోరు ఇప్పితే మూసి కంటే కంపు అని అన్నారు టీవీలో రేవంత్ రెడ్డి మాటలు విని పిల్లలు బూతులు నేర్చుకుంటారని టీవీలు బంజేస్తున్నారని విమర్శించారు రేవంత్ రెడ్డి మాటలకు ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని అన్నారు రేవంత్ రెడ్డి మంచి మాటలు తప్ప బూతులు మాట్లాడుతున్నా రని అన్నారు హైదరాబాద్లో మూడు చోట్ల సముద్రము ఉందని హైదరాబాద్లో విమానాలు అమ్ముతున్నారని అంటున్న రేవంత్ రెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ గురించి అబద్ధాలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి నల్లగొండలో పుట్టాడని అబద్ధాలు మాట్లాడుతున్నారని గుర్తు చేశారు కొండ లక్ష్మణ్ బాపూజీ పుట్టింది అదిలాబాద్ లో అని గుర్తు చేశారు సీఎం కుర్చీకి తగినట్టు మాట్లాడాలని గుర్తు చేశారు ఊర్లలో వడ్ల కుప్పల దగ్గర రైతులు నెల రోజులైనా కాంటలు పెట్టలేదని పొద్దంతా కోతుల కావాలి కుక్కల కావాలి ఉంటున్నా మని చెబుతున్నారని అన్నారు ధాన్యం మొత్తం దళారుల పాలు అవుతున్నాయని ఇప్పటికే సగం వడ్లు దళారులే కొన్నారని విమర్శించారు ఇప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ లో ప్రతి రైతు 1000 రూపాయలు క్వింటాల్కి నష్టపోతున్నారని గుర్తు చేశారు ఊర్లలోకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంత్రులు వస్తే రైతు బంధు ఏమైందని అడగాలని చెప్పారు కాంగ్రెస్ మంత్రులు ఇతర రాష్ట్రాలకు హెలికాప్టర్లో తిరుగుతున్నారని రైతుల వద్దకు వెళ్లట్లేదని రైతుల బాధలు పట్టించు కొనేదే లేదని బిసి హాస్టల్ లో పిల్లలు విష పదార్థాలు తింటున్నారని చిత్తశుద్ధి లేని మంత్రులు ఎమ్మెల్యేలు అని విమర్శించారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం నాయకులు మండల అధ్యక్షులు గౌరీ శంకర్ ఏడు-పాయల మాజీ డైరెక్టర్ యాద గౌడ్ గౌరీ శంకర్. కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి సంతోష్ మేఘమాల. ఎంపీపీ మంజుల కాశీనాథ్. యువత అధ్యక్షులు సంతోష్ రావు. గ్రామం యువత అధ్యక్షులు నర్సింలు రవితేజ రెడ్డి. ఆరే రవీందర్. బి ఆర్ఎస్ మండల నాయకులు కృష్ణ. మండల సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్. కొల్చారం మాజీ సర్పంచ్ రాజా గౌడ్. చెన్నయ్య. గ్యాస్ కృష్ణ. పట్లూరి నర్సింలు. చౌరిగారు చిన్న రాములు. భాస్కర్. పాంద్ర వెంకటేశం. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి. రంగంపేట రమేష్ కుమార్. నరేందర్ రెడ్డి. బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గోపాలమిత్ర సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోండి

రేగోడు సూర్య -మేజర్ న్యూస్: గోపాల మిత్ర సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోండి అని గోపాలమిత్ర సుప్రవైజర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రేగోడు మండలం లోని దోస పల్లి లో మెదక్ జిల్లా పశు గణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ సహకారంతో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సల శిబిరాన్ని పశువైద్యాధికారి డాక్టర్ వీరేశం ప్రారంభించారు. డాక్టర్ మాట్లాడుతూ పాడి పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పశువులు ఎదకు వచ్చిన లక్షణాలు గుర్తించి గర్భం దాల్చే విధంగా చూడాలని, లేగా దూడల్లో నట్టల నివారణకు వైద్యులు ఇచ్చే మందులు తాగించడం వల్ల లేగా దూడలు ఎదుగుతాయని సూచించారు. గోపాల మిత్రుల ద్వారా ఏద సూది వేయించడం వలన మేలు జాతి దూడలు జన్మిస్తాయని తెలిపారు. అనంతరం గోపాలమిత్ర సూపర్వైజర్ మాట్లాడుతూ జిల్లా పశుగణభివృద్ధి తో నూతన సాంకేతికను తక్కువ ఖర్చుతో రైతు ముంగిట చేర్చి 90% మేలు జాతి ఆడ దూడలు పుట్టించి పాడి రైతుల ఆదాయం పెంచడానికి తక్కువ సమయంలో గ్రామాల్లో



మేలు జాతి పశువుల అభివృద్ధి చేయడం జరుగుతుందని పశువైద్య డాక్టర్ పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఆఫీసర్ ధర్మచందర్ గోపాలమిత్రలు హరీష్, భూమయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరి పక్షాన శాసన మండలిలో గొంతు వినిపిస్తా

- పట్టభద్రులందరు ఓటు హక్కును ఎన్రోల్ మెంట్ చేయించుకోవాలి

: పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య




సిద్దిపేట:మేజర్ న్యూస్: గ్రాడ్యుయేట్స్ అందరూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎన్రోల్మెంట్ చేయించుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్,కరీంనగర్,అదిలాబాద్,నిజామాబాద్,మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య కోరారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ ఓటు అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా నిరుద్యోగుల,ప్రైవేటు ఉద్యోగుల గురించి లెక్చరర్ల ఫోరం ఎంతో కృషి చేసిందన్నారు. ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల,ప్రవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై గత 18 సంవత్సరాల నుండి నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. యజమాన్య సమస్యలు,అధ్యాపక సమస్యలు పరిష్కారం కావాలంటే రాజకీయాలకు అతీతంగా ప్రైవేట్ ఉపాధ్యాయ,అధ్యాపకుల పక్షం నుండి తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని తెలిపారు. నిరుద్యోగ ఉపాధ్యాయ,అధ్యాపక, స్వచ్ఛంద సంస్థల,వివిధ కుల సంఘాల మద్దతు కూడా ఉందన్నారు. నిరుద్యోగ ఉపాధ్యాయ,అధ్యాపక సమస్యలపై త్వరలోనే ఒక మేనిఫెస్టో రూపొందించి విడుదల చేస్తానన్నారు. పట్టభద్రులందరి పక్షాన శాసన మండలిలో తన గొంతు వినిపిస్తానని తనను ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు గడువు నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు పొడిగించారని అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజేష్ యాదవ్, టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సింగపాక కైలాష్,టిఎల్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, చిక్కుడు మహేష్,వెంకటేశ్వర్లు, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కుటుంబంతోనే తేల్చుకుంటా

### మైనంపల్లి హనుమంతరావు



సిద్దిపేట:మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు తమ ఆధ్వర్యంలో జరుపుకోవడం నేరమా అని నిలదీశారు మైనంపల్లి హనుమంతరావు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి హనుమంతరావు మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సిద్దిపేటలో ఘనంగా జరిగాయని ఆ కార్యక్రమాలు స్థానిక ఒక దళిత సోదరుడైన సాకి ఆనంద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారని అటువంటి బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని దిగ్విజయవంతంగా జరుపుకున్నామని చూసి ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు తన నిజ స్వరూపాన్ని బయట పెట్టుకున్నాడన్నారు. సహజంగా ఏ స్థాయి ప్రజాప్రతినిధులైనా కార్యక్రమంలో పాల్గొనడం ఆలస్యం అయితే ప్రజలు నిరాశా, నిస్పృహలతో వెను తిరుగుతారని కానీ శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తాను చాలా ఆలస్యంగా వచ్చినప్పటికీ ఏ ఒక్కరు కూడా సభా వేదిక నుంచి బయటకు వెళ్లకుండా సాకి ఆనంద్ చూసుకున్నారని సాకి ఆనంద్ అంటే అక్కడి స్థానిక వార్డు ప్రజలకు అంత గౌరవం నమ్మకమని ఇటువంటి లీడర్ ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక శుక్రవారం సాయంత్రం క్రీడామైదానంలో తాను క్రికెట్ ఆడుతూ బాల్ ను షాట్ కొట్టే సందర్భంలో కింద పడిపోవడాన్ని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారని దానికి జీతగాల్లను పెట్టి జీతాలు ఇచ్చుకుంటూ రాక్షసానందం పొందుతున్నారన్నారు. తాను గతంలో లిఫ్ట్ ప్రమాదంలో నాలుగు ఫ్లోర్ ల నుంచి కింద పడి చచ్చి బతికినవాడని తాను ఒక ఫైటర్ అని ఆ ఫైటర్ స్ఫూర్తితోనే తిరిగి ప్రజల్లో తిరుగుతున్నానని తెలిపాడు. నీరుగారి నిరుత్సాహపడి ఇంట్లో కూర్చోవడం లేదన్నారు. తను ఉమ్మడి జిల్లాలోనే మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎమ్మెల్సీగా చేశానని అటువంటిది సిద్దిపేట ఏ ఒక్కరి ఇలాకా కాదని ఏ ఒక్కరి సొత్తు కాదని ఇది అందరిదనీ ఆ మాటకొస్తే హరీష్ రావే సిద్దిపేట బిడ్డ కాదని సిద్దిపేటకు పరాయి వాడని హరీష్ రావు మూలాలను గుర్తు చేశారు.

## నల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గపూర్ మండల్ పరిధిలోని నల్లావాగు గ్రామంలో గల నల్లావాగు ప్రాజెక్ట్ లో శనివారం చేప పిల్లలను విడుదల చేసిన శాసనసభ్యులు డాక్టర్ పి.సంజీవరెడ్డి మరియు టీజిఎఫ్ సి ఓ ఎఫ్ చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్ అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ జీవితాల్లో వెలుగులు నింపాలని సీఎం రేవంత్ రెడ్డి ఉచిత చేప పిల్ల విడుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారాన్నారు ముదిరాజుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయామని అంతేకాకుండా కుల వృత్తులు వారు ఆర్థికంగా ఎదిగేందుకు మ ప్రభుతం కృషి చేస్తుంది అని అన్నారు100% రాయితీ పై చేప పిల్లలను విడుదల చేసేందుకు మ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది అలాగే చేప పిల్లలను పెంచిన తరువాత వాటిని అమ్ముకోడానికి కూడా వాహన సౌకర్యం కూడా మా ప్రభుత్వం కల్పిస్తుంది అని ఎమ్మెల్యే అన్నారు అలాగే మత్స్యకారులను ఆర్థికంగా మరియు అన్ని విధాలుగా అదుకోడని మా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో చీప్ ప్రమోటర్ మత్స్యకార సంఘం మరియు మత్స్య శాఖ అధికారులు గున్నల నర్సింలు రాంరెడ్డి బాల్ రెడ్డి జైరాజ్ కృష్ణా మూర్తి శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్ విఠల్ నరేందర్ మదు రవి పాటిల్ మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ మోహన్ రెడ్డి వేంకట్ రాం రెడ్డి సాయిలు బండారి దేవదాస్ పండరి బుంగొండ నారాయణ మారుతి ఉప సర్పంచ్ వీర చారి మహేశ్వర్ పాటిల్ విఠల్ మాజీ ఉప సర్పంచ్ ఉప్పరీ విఠల్ తదితర మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు

## ఓటర్ల నమోదు కు స్పెషల్ క్యాంపెయిన్ : జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లాలో ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రోత్సహించేందుకు రేపు ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ నిర్వహించనున్నామని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు . ఓటర్ల నమోదు కు రెండు రోజులు స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు (శనివారం ) సంగారెడ్డి పట్టణంలోని హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాల , సంగారెడ్డి మండలం లోని కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు.జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం కింద ప్రతి పోలింగ్ స్టేషన్లో బూత్ స్థాయి అధికారులు మీ ఫారాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పక తమ ఓటును నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఈ క్రమంలో ఫారం 6,ఫారం 7,ఫారం 8 కి సంబంధించిన వివరాలు అడిగితెలుసుకున్నారు. కొత్తగా నమోదు చేయబడిన ఓటర్ల పేర్లను నమోదు చేయడమేకాకుండా, మరణించినవారి పేర్లను తొలగించాలని, అలాగే డబుల్ నమోదైన ఓటర్ల పేర్లను కూడా తొలగించాలని



జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు పోలింగ్ బూత్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఈ కార్యక్రమం కోసం రెండు రోజుల ప్రత్యేక క్యాంపెయిన్ ప్రకటించినందున ఆదివారం కూడా బిఎల్ఓ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు ప్రతి పోలింగ్ స్టేషన్లో బూత్ స్థాయిఅధికారులుఅందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, బిఎల్ఓలు రజిత, నరసమ్మ, పార్వతమ్మ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల పరిధిలోని గాజుల్ పాడ్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఉపాధి రాజకీయ ఆర్థిక విద్య కుల గణన సర్వేలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కుల గణన సర్వేలో అధికారులు సహకరించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించి పూర్తిస్థాయిలో కుటుంబ వివరాలను నమోదు చేయించాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి గ్రామస్తులను కోరారు అలాగే వలసలు వెళ్లిన వారి కుటుంబ వివరాలను డోర్ లాక్ చేయబడి ఉన్న కుటుంబ వివరాలను సైతం గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని వారి కుటుంబ వివరాలను నమోదు చేయించాలన్నారు యుద్ద ప్రాతిపదికన జరిగే ఈ సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోనే నారాయణఖేడ్ నియోజకవర్గన్ని రోల్ మోడల్ అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు చేయాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు గతంలో టిఆర్ఎస్ నాయకులను ప్రజలు గాని కార్యకర్తలు గాని ఏదైనా సమస్య ఉందని వారి దగ్గరకు వెళ్ళి అడిగిన లేక ప్రశ్నించిన అడ్డగోలుగా వారిపై తప్పుడు కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవారు అలా కాకుండా మా ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ అడిగే స్వేచ్ఛ స్వతంత్రం ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ కల్పించిందిఈ



కార్యక్రమంలో వారి సోదరుడు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి సిడిసి చైర్మన్ షాధుల్ సాబ్ మాజీ ఎంపీపీలు పండరినాథ్ నాగన్న మాధవరావు మాజీ జెడ్పిటిసి సర్దార్ నాయక్ మాజీ సర్పంచ్ లు మనోహర్ పాటిల్ పరశురాం మస్తాన్ సురేష్ పాటిల్ దుళ్ళు పాటిల్ శివాజీ పాటిల్ బాబు కాశినాథ్ పాటిల్ గౌస్ నియోజకవర్గ రైతు సాధన సమితి అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పాటిల్ విఠల్ పాటిల్ దీపక్ రావు సాయిలు బీమ్ రావు మారుతి రావన్న స్వామి బీమ్ రావు నాందేవ్ తులసి రావు ప్రేమ్ దస్ చాకలి ధనరాజ్ శంకర్ కుపెందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి కాశీ నాథ్ బాబు పాటిల్ లక్షన్ నాయక్ బోజి రాం నాయక్ గంగారం వీరయ్య స్వామి శేక్ హుస్సేన్ నందేవ్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ కుల గణనకు సహకరించండి : జాజుల శ్రీనివాస్

సిద్దిపేట:మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుల గణన జరుగుతుందని కుల గణన కోసం దశాబ్దాలుగా తాము పోరాటం చేశామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శనివారం సిద్ధిపేట ప్రెస్ క్లబ్ లో స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కుల గణన బీసీ కులాల కోసం జరుగుతుందన్నారు.జనిభాలో అరవై శాతం ఉన్నా కూడా అత్తెసరు రిజర్వేషన్లు పొందేది బీసీ కులాలు మాత్రమేనని, కులాల లెక్కలు తేల్చడానికి కుల గణన అవసరమన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో కోటి 17లక్షల కుటుంబాల గణన జరుగుతుందని 1931లో బ్రిటిష్ ప్రభుత్వం కులం జనాభా లెక్కలు చేసిందని తెలిపారు.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కుల గణన చేస్తుందన్నారు.మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ నుండి అదిలాబాద్ వరకు కుల గణన చైతన్య సదస్సు యాత్ర చేస్తున్నామన్నారు.కుల గణనను ప్రతిపక్ష పార్టీలు బద్నాం చేయాలని చేస్తున్నాయని శ్రీనివాస్ ఆరోపించారు.కుల గణనపై భాజాపా,బిఆర్ఎస్ పార్టీల వైఖరి ఏంటో మొదట చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.చారిత్రాత్మకంగా కుల గణన జరిగితే భాజాపా,బి ఆర్ ఎస్ పార్టీలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కుల గణన ఆగాలని కుట్రలకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలంటే ఎవరో కాదని తాము అంతా కూడా హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భుజాల మీద మోస్తున్న వారదులమని స్పష్టం చేశారు.కావునబీసీల పట్ల భాజాపాకు చిత్త శుద్ధి ఉంటే దేశ వ్యాప్తంగా



కుల గణన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కుల గణనపై బీజేపి నాయకులు కుంటి సాకులు వెతుకుతున్నారని తాము అగ్రకులాలకు వ్యతిరేకం కాదని తమకు రాజ్యాంగ బద్దంగా రావాల్సిన వాటా తమకు రావాలన్నారు.కుల గణన ప్రక్రియ యజ్ఞం తరహాలో జరుగుతుందని దీనికి అందరూ సహకరించి మద్దతు ఇవ్వాలని శ్రీనివాస్ కోరారు.

## కల్వర్టును డీకొన్న కారు

### -తల్లికూతురు మృతి..ఒకరికి తీవ్ర గాయాలు



బెజ్జంకి,నవార్యన్యూస్: ప్రమాదవశాత్తు కల్వర్టును కారు డీకొన్న ప్రమాదంలో తల్లికూతురు మృతి చెందగా ఒకరికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై శనివారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల వేముల వరలక్ష్మి తన కూతురు వేముల అదితి,తమ్ముడు ఉదయ్ రాంతో కారులో హైదరాబాద్ నుండి కరీంనగర్ వేళ్తున్నారు.బెజ్జంకి క్రాసింగ్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు కల్వర్టును కారు డీకొట్టింది.ప్రమాదంలో తల్లికూతురు అక్కడిక్కడే మృతి చెందగా కారు నడుపుతున్న ఉదయ్ రాం తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన ఉదయ్ రాంను చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలాన్ని ఏసీపీ మధు,సీఐ శ్రీను ఏఎస్ఐ శంకర్ రావుతో కలిసి పరిశీలించారు.ఘటనపై ఏఎస్ఐ శంకర్ రావు కేసు నమోదు చేయగా సీఐ శ్రీను దర్యాప్తు చేపట్టారు.

## భవాని మాత సేవలాల్ మహారాజ్ నీ దర్శించుకున్న ఎమ్మెల్యే డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల పరిధిలోని జిర్గి తండాలో గల భవాని మాత మరియు సేవలాల్ మహారాజ్ నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి హారతి తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడు బాగుండాలని అమ్మవారిని కోరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోదరుడు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం తండ వసూలు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలవాలని మోక్కును మొక్కుకోవడంతో శనివారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని ఆహ్వానించి మోక్కుని తీర్చుకున్న తాండవాసులు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నాపై ఇంత అభిమానం చూపించినందుకు తాండవాసులకు మరియు ప్రజలకు నేనెప్పటికీ రుణపడి ఉంటాను అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి నీ తండ వసూలు శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి సర్దార్ నాయక్ పల్లవి పరుశు రాం విఠల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ బాబు మాజీ సర్పంచ్ దేవిసింగ్ తానాజి రావు రాందాస్ సంతోష్ పాటిల్ మరియు జిర్గి తండ వసూలు మరియు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు